### ప్రయాణ శుభ శకునములు

ప్రయాణమయివెళ్ళునప్పడు వీణ, మద్దెల సన్నాయి, తప్పెట, తాళములు, పుష్పములు, ముత్తయిదువలు, ఇద్దరు, నలుగురు బ్రాహ్మణులూ ,కర్ర పటుకోనిన శూద్రుడు, ఊరేగింపు, ఏనుగు, గుఱ్ఱము, ఏడ్చువారు లేక పీనుగ, ఆబోతు, అక్షతలు, బియ్యము, జొన్నలు, గోధుమలు, అన్నము , పిండివంటలు, కళ్ళు కావిళ్ళు,తేనే, గాజుల మలారము, పెరుగు, ఆహార పదార్ధములు, మాంసము మొదలగు మంగళ ద్రవ్యములు కనిపించినచో ధనలాభము, శుభము, కళ్యాణము, వ్యాపార జయము అందు లాభము ఉద్యోగ లాభము జయము కల్గు ను ప్రయాణమయి పోవునపుడు గ్రద్ద నోట ఆహారముంచుకొని 'కృష్ణా' యని యరిచినచో సకల శుభములు,సౌఖ్యము కలుగును. శుభ కార్యములు చేయుటకు ప్రారంభించునపుడును, గొప్ప పనులను గూర్చి ఆలోచించునప్పడును గాడిద కూసిన యెడల శుభము కలుగును.

### ప్రయాణమునకు దుశ్శకునములు

ప్రయనమాయిపోవునప్పడు కర్ర,గొడుగు, పూల మూట జారిపదినాను, దెబ్బ తగిలినను, భోజనము చేసిపోవలయును, రేపు, పొంది నేను కూడా వచ్చెదనని అనుటయు, బహిష్టు యిన స్త్రీ యు, విధవ,కట్టెల మోపు,వట్టి కుండలు, కొత్త కుండలు, బొగ్గులుపిల్లు లు బేసి సంఖ్య బ్రాహ్మణులూ, సరి సంఖ్య శూద్రులు, సాతానులు, జంగము, పెద్ద పొగ, మొండివాడు, కుష్టు వాడు ముక్కు లేని వాడు, గర్భిణీ స్త్రీ యార్తరవము, పెద్ద గాలి దుమ్ము,వాన చినుకులు, చమురు తలతో నున్న వాడు, ఎదురుగా తుమ్ముతున్న వాడు ఇత్యాదులు కనుపించిన ఆ ప్రయాణము మానుకొనుట మంచిది.

sakalapoojalu